## సారా రహిత జిల్లాగా పశ్చిమ గోదావరి

**భీమవరం-నవభూమి :**పశ్చిమ గోదావరిని సారా రహిత జిల్లాగా ప్రకటించడం సంతోషంగా ఉందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవోదయం 2.0 కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో సారా తయారీని పూర్తిగా నిర్మూలించినట్లు తెలిపారు. తయా రీ, విక్రయదారులకు ప్రత్యామ్నాయ ఉపాధికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థద్వారా స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణాలను సమకూర్చినట్లు తెలిపారు. జిల్లాలో ఐదు ప్రాంతాల్లో సారా తయారీ, విక్రయాలను పూర్తిగా నిర్మూలించే దిశగా 13 మందిని గుర్తించి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశామన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ సారా తయారీ, రవాణా, విక్రయాలు కొనసాగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్దార్ వద్ద రూ.లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేస్తామని తర్వాత ఏడాదిపాటు బెయిల్ రాకుండా పీడీ యాక్ట్ నమోదు అవుతుందన్నారు. ఎక్కడైనా నాటు సారా తయారీ, రవాణా, నిల్వ చేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని కోరారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత మాట్లాడుతూ జిల్లాలో సారా వృత్తిలో ఉన్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారి



డాక్టర్ ఆర్.ఎస్ కుమరేశ్వరన్, అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పారిశుద్ధ్య పరిరక్షణకు కృషి చేయాలి: భీమడోలు గ్రామపంచాయతీ కార్యదర్శి తనుజా













**దెందులూరు మే 17 నవభూమి :**భీమడోలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మూడవ శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమ సందర్భంగా స్పెషల్ మీటింగ్ నిర్వహించి ఈనెల ప్రత్యేక అంశం అయిన %ఎమ్ఫ్ష్ స్త్రవ స్త్రమ్ఫ్% అనగా వేసవి ఎండ తీవ్రతను తగ్గించుటకు గ్రామ ప్రజలు పిల్లలు వృద్ధులు తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామ ప్రజలందరికీ అవగాహన కల్పించి గ్రామంలో చలివేంద్ర కేంద్రాలు, పశువులకు ,పక్షులకు నీటి తొట్టెలు, మొక్కలు నాటుట, మరియు వృద్ధులకు హెల్త్ క్యాంపులు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి తనూజ, విలేజ్ రెవెన్యూ అధికారులు,సచివాలయ సిబ్బంది,మెడికల్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దెందులూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నేతల సుబ్బారావు



**దెందులూరు మే 17 నవభూమి :**కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది దీనిలో భాగంగా ఏలూరు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి పార్టీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం దెందులూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మేదిన రావు పాలెం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నేతల సుబ్బారావును కాంగ్రెస్ పార్టీ దెందులూరు మండల అధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి ఎంపిక పత్రాన్ని నేతల సుబ్బారావుకు అందజేశారు. ఈ సందర్భంగా నేతల సుబ్బారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతానికి అందర్నీ కలుపుకుని ముందుకు వెళ్తానని ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ తరపున రాజీలేని పోరాటం చేస్తానని సుబ్బారావు తెలిపారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు బాధ్యతగా పార్టీ అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని నేతల సుబ్బారావు అన్నారు.

## పోతునూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు



**దెందులూరు మే 17 నవభూమి :**పోతునూరు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ ఆధ్వర్యంలో"ప్రఖ్యాత భారతీయ తెలుగు శాస్త్రజ్ఞులు-ఇంజనీర్లు" శ్రీ సర్. సి.వి రామన్, శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, శ్రీ ఎల్లాప్రగడ సుబ్బారావు గార్ల గురించి విపులంగా తెలియపరచి,ముందు మిరు శాస్త్రజ్ఞులు ,ఇంజనీర్లు అవ్వాలని నిశ్చయం కావాలి,లక్ష్యం ఉండాలి, ఓర్పు కావాలి, నిష్పక్షపాతంగా ఉండాలి, సరైన మార్గం ఆలోచించాలి, ఇంకా పరిశోధనా దృక్పథం ముఖ్యంగా ఉంటే ఎవరైనా శాస్త్రజ్ఞులు-ఇంజనీర్లు అవ్వచ్చని పోతునూరు గ్రంథాలయ పాలకుడు రాంబాబు తెలియజేశారు. అనంతరం నారం శెట్టి ఉమామహేశ్వరరావు రచించిన"నిజమైన స్నేహితుడు"అనే పుస్తకం నుండి"కనువిప్పు"అపుస్తకం కథను రీసోర్స్ పర్సన్ విద్యార్థులచే చదివించడం పుస్తకపట్టణం చేయించడం జరిగినది. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించి వారితో కలిసి గ్రంథాలయ ఆవరణలో గడ్డి పీకి వేసి శుభ్రపరచడమైనది. ఆటవిడుపులో భాగంగా బాలబాలికలకు ఇండోర్ గేమ్స్ "చెస్,క్యారమ్స్" ఆటలు నేర్పించి ఆడించడం జరిగినది ఈ కార్యక్రమం నకు 25 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి జి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచ్ పెట్టడం జరిగినదని తెలియజేశారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి

# పూర్తిస్థాయిలో చర్యలు

- ◆ విభజన ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేది అన్ని పథకాలు అమలు చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే
- ◆ నాలుగు మండలాల కమిటీలను ప్రకటించిన జిల్లా అధ్యక్షులు, నియోజవర్గ ఇంచార్జ్





**దెందులూరు మే 17 నవభూమి :** దేశంలో మంచి సుపరి పరిపాలన అందించాలంటే మన దేశానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ యువనేత రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంన్చార్జ్ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి అన్నారు. శనివారం దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం మండూరు గ్రామంలోని దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు, ఆలపాటి నరసింహమూర్తి మాట్లాడుతూ ఆటు కేంద్రంలో భాజపా ఎక్కడ ఆంధ్రప్రదేశ్లో టిడిపి కూటమి ప్రభుత్వ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం వెళ్లబుచ్చుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఇప్పటికి కూడా మహిళలు కల్పిస్తానన్నా ఉచిత బస్సు ఎప్పుడు కల్పిస్తారో రైతులకు ఇప్పటివరకు వ్యవసాయ పెట్టుబడి సాయం ఎప్పుడు అందిస్తారో అమ్మకు వందనం ఎప్పుడు అందిస్తారో ఎప్పటికి తెలియని పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతు వరి దాన్యం పండిస్తే టార్గెట్ అంటూ ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు ఎప్పటికైనా ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజా వ్యతిరేక వేదానాలపై కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాలతోనూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా కమిటీలు వేయడం జరుగుతుందని అన్నారు.దెందులూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియమక కమిటీలు ఎంపిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరే సైనిక ఆర్మీలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళు లర్పించి నియోజవర్గ కాంగ్రెస్ కమిటీదెందులూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మేదిన పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేతల సుబ్బారావు, పెదవేగి మండలం అధ్యక్షులుగా మండూరు గ్రామానికి చెందిన చిలకలపూడి తాతకృష్ణ, పెదపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గ్రామానికి చెందిన రంభ కిషోర్, ఏలూరు రూరల్ మండల అధ్యక్షులుగా చాటపర్రు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అరిగిల యోహాను లను మండల పార్టీ అధ్యక్షులుగా దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు ఆధ్వర్యంలో మండల కమిటీలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం యువత అధ్యక్షులు ఆలపాటి చౌదరి, ఏలూరు సిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాళ్లూరి చక్రవర్తి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కె ఎస్ ఎన్ మూర్తి, సేవాదళ్ నాయకులు ఎస్వి సుబ్బారావు, కిసాన్ సెల్ నాయకులు కొమ్మన సాంబశివరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పాకిస్తాన్ తో మన భారతదేశ ఆర్మీ జవాన్లు మంచి పోరాట పటిమ కనపరిచి పోరాటం చేసి వీరా మరణం పొందిన జవాన్లకు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు.

# డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ





**దెందులూరు మే 17 నవభూమి:**'డెంగీ అంతం మనతోనే ప్రారంభం" అవ్వాలని డెంగీ వ్యాధి ప్రపంచంలో దాదాపు 200 దేశాల్లో విస్తరించి ఉన్నదని కాబట్టి డెంగీ వ్యాధి నిర్మూలన ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలని అప్పుడే డెంగీ రహిత సమాజాన్ని స్థాపించుకోవచ్చని చల్ల చింతలపూడి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఎం ఎల్ హెచ్ నంబూరి త్రివేణి, హెల్త్ అసిస్టెంట్ కంటేటి సత్యనారాయణ అన్నారు. డెంగీ నివారణ దినోత్సవ" కార్యక్రమంలో భాగంగా చల్ల చింతలపూడి లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించి వారూ మాట్లాడుతూ డెంగీ జ్వరం దోమ కుట్టడం వలన జ్వరం మనకు సంక్రమిస్తుందని తీవ్రమైన జ్వరము, చలి,వణుకు, చెమటలు పట్టడం మొదలగు లక్షణాలు ఉంటే మలేరియా జ్వరం కావచ్చని, మలేరియా జ్వరం రోజు విడిచి రోజు వస్తుందని మలేరియా జ్వరాన్ని అశ్రద్ధ శ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని తక్షణమే వైద్యులు సంప్రదించాలని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లోనూ, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు లో మలేరియా పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని సూచించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా దోమలు నిర్మూలలి%వా%చు కోవచ్చు అని ఇంటి పరిసరాలు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే ఆచరించాలని, సాయంత్రం సమయంలో కిటికీలు వేసుకోవాలని, దోమ తెరలు వాడాలని, ప్రతి ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు, ఉచిత మలేరియా పరీక్షలు నిర్వహించబడతాయని సూచించారు జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య సిబ్బందిని వైద్యం సంప్రదించాలని సూచించారు మలేరియా జ్వరం ప్రాణాపాయమని అశ్రద్ధ చేస్తే సెరిబ్రల్ మలేరియా, డెంగీగా మారిపోవచ్చు అని అప్పుడు వైద్యం చేయము కష్టమవుతుందని సూచించారు అనంతరం ర్యాలీ నిర్వహిస్తూ " మలేరియా అంతం మనతోనే" "దోమ పుట్ట రాదు దోమ కుట్టరాదు" మలేరియా అంతం- మనందరి పంతం " మరలా వనరులు చేకూర్చు మరల కొత్తగా ఆలోచించు మరలా ఉద్దేశం పొందు " ఫ్రైడే -డ్రై డే మొదలుగు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయకుంటే తీవ్ర పరిణామాలు

- ◆ వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరిక
- ◆ కేంద్రం చర్యలతో ఆర్డీటీ మనుగడే ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి





**అనంతపురం మే 17 : నవభూమి :**ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్ఏ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. "సేవ్ ఆర్డీటీ" పేరుతో శనివారం వైసీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బ్రహ్మసముద్రం నుంచి కళ్యాణదుర్గం వరకు చేపట్టిన ఈ ర్యాలీని బ్రహ్మసముద్రంలో అనంత వెంకటరామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఐదున్నర దశాబ్దాల క్రితం జిల్లాలో కరువు పరిస్థితులు, పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్డీటీని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించారు. ఏళ్ల తరబడి చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొంది. ఆర్డీటీ సంస్థ ఆరోగ్య పరంగా, విద్య పరంగా, పేదలను ఆదుకునే విషయంలో, కూలీలకు పనులు కల్పించడంలో, వాటర్‌షెడ్లను నిర్మించి భూగర్భ జలాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. క్రీడలను ప్రోత్సహించి ఎంతో మంది జాతీయ స్థాయికి వెళ్లేలా చేసింది. ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ఇలాంటి సంస్థపై మతసంస్థగా ముద్రవేసి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించకుండా ఇబ్బంది పెడుతున్నారు. గత ఎన్నికల సమయంలో ఎఫ్‌సీఆర్ఏను తాత్కాలికంగా రెన్యూవల్ చేశారు. అప్పట్లో కూటమిలో భాగస్వామిగా ఉన్న బీజేపీ నేత, ఇప్పటి మంత్రి సత్యప్రసాద్, టీడీపీ నాయకులు అంతా వెళ్లి ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలోఎన్డీయే ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కానీ ఆర్డీటీ కష్టాలను పట్టించుకోవడం మానేశారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయని కారణంగా ఆర్డీటీకి విదేశీ నిధులు ఆగిపోయాయి. అనేక సేవలకు అంతరాయం ఏర్పడింది. చివరకు ఆర్డీటీ సంస్థ ఇతర దేశాలకు వెళ్లిపోయే పరిస్థితిని తీసుకొస్తున్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో ఆర్డీటీ అనేక సేవలు చేసింది. సుమారు 3800 గ్రామాల్లో సేవ కార్యక్రమాలు చేస్తోంది. ఆర్డీటీ సేవలకు అంతరాయం కలగడంతో ప్రజలు ఉద్యమించే పరిస్థితి వచ్చింది. ఎన్డీయే ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్రంలో చంద్రబాబు మాటలకే పరిమితం అవుతున్నారు. ఆర్డీటీని రక్షించుకోవాలన్న ఏకైక లక్ష్యంతో తలారి రంగయ్య నాయకత్వంలో వైసీపీ నాయకులంతా ప్రజా ఉద్యమం చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు అనంతపురం జిల్లాలో ఇటీవల పర్యటించారు. కానీ ఎక్కడా ఆర్డీటీకి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోలేదు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ఈ రోజు (శనివారం) ప్రధాని మోదీని నారా లోకేష్ కలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్డీటీ సేవలను మోదీకి తెలియజేసి తక్షణం ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసేలా చర్యలు తీసుకోవాలి" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ నాయకులు ఉమామహేశ్వరనాయుడు, తిప్పేస్వామి, రఘునాథరెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## పెదవేగి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఈడుపుగంటి అనిల్ ఏకగ్రీవ ఎన్నిక



**దెందులూరు మే 17 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ యువ నేత, కన్నాపురం గ్రామానికి చెందిన ఈడుపుగంటి అనిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనియమాని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని పరభాకర్ అన్నారు . ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులుగా ఎంపికైన ఈడుపుగంటి అనీల్ ను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్ల గోకవరం గ్రామ సర్పంచ్ నెక్కలపూడి సురేష్, టిడిపి సీనియర్ నేత తాత సత్యనారాయణ, వేగివాడ తెలుగుదేశం పార్టీ యువనేత కొనకళ్ల శివమణి గౌడ్ తో పాటు పలువురు నూతన మండల అధ్యక్షుడిగా ఎంపికైన ఈడుపుగంటి అనిల్ ను అభినందించారు శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు పెదవేగి మండలం తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా రాయన్నపాలెం గ్రామానికి చెందిన పామర్తి నాగభూషణం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా పలువురు వీరిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ రక్తపోటు దినం ర్యాలీ







**దెందులూరు మే 17 నవభూమి :**ప్రపంచ రక్తపోటు దినం సందర్భంగా ని డి.ఎం.హెచ్.ఓ డా. మాలిని గారు జండా ఊపి ప్రారంబించారు ప్రపంచ రక్తపోటు దినం ప్రతి సంవత్సరం జరుపుకొంటారు. ఎన్.సి.డి.సి.డి3.0 లో బాగంగా జిల్లాలో బి.పి పరీక్షలు చేయగా అందులో 20 వేల 9456 మందికి బి.పి (రక్తపోటు) ఉన్నట్లుగా తేలింది. ప్రతిరోజూ వ్యాయామం చేయడఒద్వారా, మంచి ఆహారపు అలవాట్లద్వారా మన రక్తపోటును రాకుండానివారించవచ్చు. ఉప్పు మరియు కారం తగ్గించిన ఆహారాన్ని మాత్రమేస్వీకరించాలని తద్వారా మన రక్తపోటును అదుపులోవుంచుకొవచ్చునని తెలిపారు. యోగ చేయడం ద్వారా బీపీని అదుపులో పెట్టుకోవచ్చని అధిక రక్తపోటు వల్ల అనేక అనర్థాలు ముఖ్యంగా గుండె సంబంధించిన వ్యాధులు, పక్షవాతం, మెదడులో రక్తస్రావం తదితర అనర్థాలు సంభవించే అవకాశం ఉందని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ మాలిని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర కృష్ణ,, పవర్ పేట వైద్యాధికారి డాక్టర్ గౌతమ్ జ్యోతి, అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు,రవికుమార్, నాగరాజు,బసవరాజు ఝాన్సీ,మేక శ్రీనివాసరావు, గణేష్,ఆఫీస్ సిబ్బంది, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థికి సూర్యనమస్కారాలు ధ్యానం జీవితంలో అంతర్భాగం కావాలి

### యోగ వల్ల మనిషి ఆయువు పెరుగుతుంది



**దెందులూరు మే 17 నవభూమి :**ప్రతీ విద్యార్థికి సూర్యనమస్కారాలు. ధ్యానం జీవితంలో అంతర్భాగం కావాలని ప్రముఖ యోగా గురువులు పతంజలి శ్రీనివాస్ అన్నారు. ఏలూరు నగరంలో శనివారం ఉదయం జూట్మిల్ సమీపంలోని దివ్యజ్ఞాన సమాజంలో జరిగిన యోగా గురువుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల యోగా చైతన్య యాత్రల్లో భాగంగా,, ఏప్రియల్ 7న అరకుల్లో 22 వేల మంది గిరిజన విద్యార్థులతో 108 సూర్యనమస్కాలు, 108 నిమిషాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, ప్రపంచ రికార్డు సాధించి, దేశ ఖ్యాతిని నలుమూలల్ల వ్యాప్తిచేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి 108 సూర్యనమస్కారాల్లో పాల్గొని రికార్డు సాధించిన గుళ్ళ సింధు, చైతన్యలను ఈ సందర్భంగా ప్రశంసాపత్రం, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రేమాలయం నిర్వహకులు వెంకటేష్ మాస్టారు, మానవతా జిల్లా అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ఫిలింమ్ చాంబర్ మెంబర్ చప్పిడి సత్యనారాయణ, మాజి సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావులు, ఇతర యోగా గురువులు, యోగా ప్రాధకులు, కొత్తపల్లి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





**తణుకు-నవభూమి :**కొత్త రేషన్ కార్డులు, కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడంతో దరఖాస్తుదారులతో గ్రామ, వార్డు సచివాలయాలు కిటకిటలాడుతున్నాయి. అయితే సర్వర్ స్లోగా ఉండడం, ఒక్కోసారి ఓపెన్ కాకపోవ డంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవా లని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో జిల్లాలో చాలా మంది గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లారు. అక్కడ సర్వర్లు సరిగా పనిచేయక గంటల తరబడి నిరీక్షిం చాల్సి వస్తోంది. జిల్లావ్యాప్తంగా ఐదు లక్షల 58 వేల కార్డులు ఉన్నాయి. వారందరికి ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందిస్తున్నారు. అలాగే తహశీల్దారు కార్యాలయాల్లో గడిచిన రెండేళ్లుగా 26 వేల రేషన్ కార్డుల కోసం లబ్ధిదారుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం అవకాశం కల్పించ డంతో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది.ప్రభుత్వ నిర్ణయం వల్ల చాలా మందికి రేషన్ కార్డుల సమస్య తీరనుంది. ప్రధానంగా కార్డుల్లో కొత్త గా వివాహమైన వారు సభ్యుల యాడింగ్, పిల్లల పేర్ల నమోదు, సభ్యుల పేర్లు తొలగింపు(చనిపోయిన వారు పేర్లు మాత్రమే), రేషన్ కార్డు చిరునామా మార్పు, కార్డు ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయడం, కార్డులో ఆధార్ నెంబరు సరిచేయించడం వంటి సేవలకు తాజాగా అవకాశం కల్పించారు. అయితే వీటికి సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తుతోపా టు జతపర్చాలి.

## వివాహ బంధం అన్ని బంధాల్లో కెల్లా అతి ముఖ్యమైన బంధం

### పసుపులేటి- గోడపాటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని సతీమణి రాధమ్మ





**దెందులూరు మే 17 నవభూమి :**వివాహ బంధం అన్ని బంధాల్లో కెల్లా అతి ముఖ్యమైన బంధమని కుటుంబ వ్యవస్థ బలోపేతానికి వివాహ వ్యవస్థ అత్యంత ప్రాధాన్యత కలిగినదని రెండు కుటుంబాలను రెండు మనసులను రెండు జీవితాలను ఒకటి చేసేది వివాహం అని అలాంటి వివాహ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సతీమణి చింతామనేని రాధమ్మ అన్నారు. శనివారం దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం రాయన్నపాలెంలో గోడపాటి , పసుపులేటి వార్ల వివాహానికి చింతమనేని రాధమ్మ హాజరై వారిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. చింతమనేని రాధమ్మతో పాటు రాయన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ రాట్నాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మన్నే శ్రీనివాసరావు, రాయుడుపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆమంచి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## తిరంగ ర్యాలీలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె



**అనంతపురం మే 17 నవభూమి:**ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన భారత సైనికులకు మద్దతుగా అనంతపురంలో శనివారం నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్ సత్యకుమార్ యాదవ్ , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్ బండారు శ్రావణి శ్రీ, ఎమ్మెస్ రాజు , జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు విద్యార్థులు, మాజీ ఆర్మీ అధికారులు నగర ప్రజలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ మైదానం నుంచి టవర్ క్లాక్ సుభాష్ రోడ్డు మీదుగా సప్తగిరి సర్కిల్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా జెండా సర్కిల్ వరకు సాగింది.అమరవీరులకు జోహార్లు.. భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

## రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిధి శ్యామలను కలిసిన డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య

**అనంతపురం మే 17 నవభూమి :**అనంతపురం జిల్లా పర్యటన లో భాగంగా అనంతపురం జిల్లా కేంద్ర కార్యాలయనికి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్యామలని అనంతపురం డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన కార్యాచరణ గురించి ఇరువురు చర్చించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది అన్నారు. వైసిపి పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని రాబోవు సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలవడానికి ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల వైసిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.



# సైనికుల శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుద్దాం

◆ దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు సెల్యూట్◆ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్. మన సైనికులకు అండగా ఉందాం రాష్ట్ర
◆ వైద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్

**అనంతపురము బ్యూరో మే 17 నవభూమి :**సైనికుల శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుద్దామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తెలుపుతూ తిరంగా యాత్ర నిర్వహించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు నిర్వహించిన తిరంగా యాత్రను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు.మంత్రులతోపాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయన్ శర్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ఆర్థిక , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..లి సరిహద్దుల్లో ప్రాణాలను వడ్డేసి నిలిచిన సైనికులకు, సైనిక శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుస్తూ దేశం మొత్తం మీద జరుగుతున్నటువంటి తరంగా యాత్రలో భాగంగా ఈరోజు నా అనంతపురం జిల్లాలో హాజరైన వేలాదిమందిక హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నామన్నారు. దేశం ఒక్కటే అన్నటువంటిది మన గుండెచప్పుడని ఈరోజు అర్థం అవుతుందన్నారు. ఇంత ఉదయాన్నే వేలమంది ఇక్కడ హాజరయ్యారంటే దేశభక్తి ప్రతి గుండె చప్పుడుగా మారింది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరంలేదన్నారు. మొన్నటి దాకా సైన్యంలో పనిచేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా వాసి అయిన ఎం.మురళి నాయక్ ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని, వారు మన రక్షణ కోసం చేసినటువంటి త్యాగాలకు బాసటగా నిలవాలన్నారు. త్రివిధ దళాలకు సంబంధించిన సైన్యానికి మద్దతుగా ఈ దేశం మీ వెనకాలే ఉందని, దేశం కోసం మీరు చేస్తున్న త్యాగాలకు దేశం గుర్తిస్తున్నదని మేము మీకోసం సెల్యూట్ చేస్తున్నామన్నారు.రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యులు వై.సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మన సైనికులకు అండగా ఉందామన్నారు. పహాల్గం ఉగ్రదాడిలో అమాయక పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మందిని



హతమార్చడం జరిగిందని, ఇందుకు దేశమంతా బరువెక్కింది, ప్రతి భారతీయుడు కళ్ళు ఎరుపెక్కాయన్నారు. మనందరి మనోభావాలకి ఆకాంక్షలకి అనుగుణంగా మన సైన్యం సమర్థ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పాకిస్తాన్ వారికి సమాధానం గట్టిగా చెప్పిందని, దేశంలో అమాయకులపై దొంగ చాటుగా దెబ్బతీస్తే మనం ముందుగానే వారికి చెప్పి ఆ ఉగ్రవాద శిబిరాలపై దాడిలు చేసి పాకిస్తాన్ పౌరులకి ఎలాంటి గాయం కాకుండా కేవలం ఉగ్రవాదులు, ఉగ్రవాద శిబిరాలయాలే లక్ష్యం చేసుకుంటూ మన సైన్యం ధ్వంసం చేసిందని తెలిపారు. మొత్తం ప్రపంచం యావత్తు మన దేశ సైన్యం శక్తి సామర్థ్యాలపై ఆశ్చర్యం పొందే విధంగా చేసిందని, ప్రతి భారతీయ పౌరులను తలెత్తుకునే విధంగా మన సైన్యం చేశారన్నారు. మన ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఒక సైనికుడు మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం, వారి అంతక్రియలకు మనమంతా పాల్గొనడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబాలను వారి ఊరుని వదిలి అనేక ప్రతికూల పరిస్థితుల్లో సరిహద్దుల్లో మనమంతా సురక్షితంగా ఉండాలని ప్రాణాలను ఎదురొడ్డి పోరాడుతున్న మన సైనికులు అందరికీ మన మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని, ఇవాళ మన దేశంలో ప్రతి ఒక్క పౌరుడు రాజకీయాలకతీతంగా, మతాలకతీతంగా జరుగుతున్న తిరంగా యాత్రలో జాతీయ పతాకాన్ని భుజాన వేసుకుని సైనికులు అండగా నిలబడడం, మన సైనికుల వెంట ఇన్ని వేల కోట్ల మంది ఉన్నారని ఒక సందేశాన్ని పంపడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ..లి పహాల్గం ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి మన భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా, దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా మనం ఈరోజు ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి ఇంత పెద్దఎత్తున స్వచ్ఛందంగా అనంతపురం నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు,




ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్ తదితరులు పాల్గొని మన సైనికులకు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామని తెలియజేసారన్నారు.ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారత దేశ త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగ యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని,గత నెలలో జరిగినటువంటి పహల్గాం లాంటి సంఘటనలు నిరసనగా ప్రతి దాడి చేస్తూ ఆపరేషన్ సింధుర్ కార్యక్రమం ద్వారా పాకిస్తాన్ కు బుద్ధి చెప్పే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని భారతదేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ కు హెచ్చరిక చేస్తున్నామని, భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని, దేశంపై చూపు పడితే మీకు చూపు ఉండదని, భవిష్యత్తులో ప్రపంచ పటంలో మీ పేరు కూడా లేకుండా చేస్తామని చెప్పారు. పాకిస్తాన్ లో మన భారతదేశ సైన్యం ఉగ్రవాద స్థావరాలను ఉగ్రవాదులను అణిచివేసే కార్యక్రమం చేశారని తెలిపారు. భారతదేశ సరిహద్దులో అందరి కోసం రాత్రి, పగలు కష్టపడుతూ వర్షానికి, ఎండలకు లెక్కచేయకుండా వారి కుటుంబాలను, ఊరిని వదిలిపెట్టి భారతదేశం కోసం సైనికులు పోరాటం చేస్తున్నారని, వారికి వందనాలు తెలియజేస్తున్నామన్నారు. తిరంగా యాత్ర అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం చేరుకుని జాతీయ గీతాలాపన చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డివిఈఓ వెంకటరమణా నాయక్, డీఈఓ ప్రసాద్ బాబు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వేంకటేశ్వరరావు, డిఎంహెచ్వో ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా

# బాధ్యతలు చేపట్టిన పార్థసారథి





**దెందులూరు మే 17 నవభూమి :**ఆసియాలోనే అతి పెద్దదైన ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసి, మిగిలిన మార్కెట్ యార్డ్ లకు దిక్సూచిలా నిలపాలని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. యార్డులో అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మూడు పార్టీల కలయికతో బలమైన మార్కెట్ యార్డు కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీ ఆధ్వర్యంలో యార్డ్ కూడా అంతే బలోపేతం కావాలని వారు సూచించారు. ఏలూరు మార్కెట్ యార్డులో జరిగిన ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఇతర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత పవర్ పేటలోని తన స్వగృహం నుండి ఏఎంసీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి మార్కెట్ యార్డుకు భారీ ఊరేగింపుగా చేరుకున్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆయన వెన్నంటే ఉన్నారు. అనంతరం యార్డులోని వినాయకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, వైస్ ఛైర్మన్ నడపన వాణి సూర్యకుమారితో పాటు ఇతర డైరెక్టర్లతో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సభలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ... ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సారధ్యంలో ఏలూరు మార్కెట్ యార్డు జిల్లాలోని అన్ని ఏఎంసీల కంటే ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... రైతు బిడ్డగా రైతుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిఉన్న మామిళ్ళపల్లి పార్థసారధి ఏఎంసీ ఛైర్మన్ గా నియమితులు కావడం శుభపరిణామమని, ఆ పదవికి ఆయన వన్నె తెస్తారన్న విశ్వాసం తనకు పూర్తిగా ఉందన్నారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందని, భవిష్యత్ లో వీరంతా కలసి, యార్డును అంతే బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. యార్డులో నెలకొన్న అన్ని సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తానని, హమాలీలకు అత్యవసరంగా మారిన మరుగుదొడ్ల నిర్మాణాలను ఈ సంవత్సరాంతానికి, జింబో షెడ్ నిర్మాణాన్ని 2026 నాటికి పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఒకరికొకరు సహకరించుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలన్నదే మూడు పార్టీల ఏకైక నిర్ణయమని స్పష్టం చేశారు. ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్-2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ... సమర్థులైన మామిళ్ళపల్లి పార్థసారధిని ఏఎంసీ ఛైర్మన్ గా నియమించడం హర్షణీయమని, ఆయన హయాంలో యార్డు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో సమర్థులకు పదవులు ఇస్తున్నారని, దీనివల్ల అన్నిరంగాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఎంసీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి మాట్లాడుతూ... తనపై పూర్తి విశ్వాసం ఉంచి ఆసియాలోనే అతి పెద్దదైన ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డుకు ఛైర్మన్ గా నియమించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు అసలు సమస్యలే లేకుండా చేసేందుకు యార్డు తరుపున పాటుపడతానన్నారు. నిమ్మకాయల వర్తకులు, హమాలీ కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా యార్డు పేరు ప్రఖ్యాతలకు మరింత వన్నె తెచ్చేవిధంగా శక్తివంచనలేకుండా శ్రమిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్లు వందనాల దుర్గాభవాని, పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, జనసేన నాయకులు నారా శేషు, పలువురు కార్పొరేటర్లు, పార్టీల నాయకులు, యార్డు సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీ శక్తి ఏంటో ప్రపంచమంతా తెలిసింది

### తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం మే 17 నవభూమి :**పహల్గాం లాంటి సంఘటనలు పునరావృతమైతే ఆపరేషన్ సిందూర్ లాంటివి కూడా పునరావృతం అవుతాయని చేతల్లో చెప్పిన ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నట్టు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా జాతీయ జెండా చేత పట్టుకుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే యామిని బాల, జిల్లా అధ్యక్షుడు వెంకట సూర్య యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు ఎమ్మెల్యే జాతీయ జెండా పట్టుకుని ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తో మన ఇండియన్ ఆర్మీ శక్తి ఏంటో ప్రపంచమంతా తెలిసిందన్నారు. ఉగ్రవాదంపై మన రక్షణ దళాలు చేస్తున్న పోరాటం అనిర్వచనీయమన్నారు. ఎక్కడా పాకిస్తాన్ పౌరులకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాదులే టార్గెట్ గా మన సైన్యం పని చేస్తోందన్నారు. ప్రపంచం గర్వించదగ్గ త్రివిధ దళాలు ఒక్క మన దేశంలోనే ఉన్నాయని యావత్ దేశం మొత్తం మన సైన్యం వెంట ఉంటుందన్నారు. దేశ సమైక్యతను చాటే విధంగా ఇంత మంది తిరంగా యాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

## ఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఈశ్వరి

**ఉప్పలగుప్తం (నవభూమి):**ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామపంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ . ఉపాధి హామీ సభ్యులతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించినారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా ఏ నా మేటర్ ఫీల్డ్ అసిస్టెంట్ మరియు సచివాలయ సిబ్బంది ఏఎన్ఎం గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మేదరమెట్లలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**మేదరమెట్ల, మే 17 (నవభూమి ):** కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' కార్యక్రమం జరిగింది. మండల ఎంపీడీవో రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని, బస్టాండ్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమంపై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రజలందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.మండల ప్రత్యేక అధికారి రాధా మాధవి మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ



కార్యదర్శి లక్ష్మీకాంత్, ఉప సర్పంచ్ దుర్గారావు, సిడిపిఓ కృష్ణకుమారి, ఏపీఎం మాణిక్యరావు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు వివోఏలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
ఆదివారం
18,మే,2025

## డెంగీతో అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్‌వో

**నంద్యాల-నవభూమి :**డెంగీతో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఆర్.వెంకటరమణ సూచించారు. నంద్యాలలో జాతీయ డెంగీ నివారణ దినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నంద్యాల డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ప్రారంభమై సాయిబాబానగర్ ఆర్చి వరకు చేశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ పగలు కుట్టే దోమలు అత్యంత ప్రమాద కరమని, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మలేరియా అధికారి రామేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటిస్తే డెంగీ దోమ ఉత్పత్తిని అరికట్టవచ్చన్నారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు అంకిరెడ్డి, సుదర్శన్ బాబు, కాంతరావునాయక్, సహాయ మలేరియా అధికారి రామవిజయ రెడ్డి, నంద్యాల సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, మలేరియా కార్యాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.మహానంది: ఎం.తిమ్మాపురంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వేణు కార్తీకేయ ఆధ్వర్యంలో డెంగీ నివారణ దినం సందర్భంగా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఎంపీహెచ్‌ఈవో ఉసేన్‌రెడ్డి, పీహెచ్‌ఎన్ ఆమీనాభాయ్, సిబ్బంది చంద్రహారికర్, భార్గవి, అరుణ, స్వరూప పాల్గొన్నారు.ఆత్మకూరురూరల్: బైర్లూటి గూడెంలో




బైర్లూటి పీహెచ్‌సి వైద్య బృందం ఆధ్వర్యంలో జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి పవన్‌కుమార్, స్టాఫ్ నర్స్ షఫీవున్నీసా, ల్యాబ్ టెక్నిషియన్ సోమేశ్వరి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పమిడిపాడులో రూ. 33 లక్షలతో ఇంటింటికీ నీటి కుళాయిల పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన



**పమిడిపాడు, మే 17 (నవభూమి ):** పమిడిపాడు గ్రామంలో శనివారం ఇంటింటికీ నీటి కుళాయిల పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. సుమారు రూ. 33 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులను టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని ఇంటింటికీ అందించాలనే లక్ష్యంతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో ఈ పైప్‌లైన్ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నీటి సరఫరా పథకం పూర్తయితే గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందుబాటులోకి వస్తుందని పలువురు గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కృప నాగేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మార్కెట్ ధర కోసం కోకో రైతుల దీక్షలు

◆ ఎండను సైతం లెక్కచేయకుండా కోకో రైతుల పోరాటం ◆ చర్చలు జరిపి ధర నిర్ణయం తేలేవరకు కంపెనీల కార్యకలాపాలు నిలుపుదల



**దెందులూరు మే 17 నవభూమి :**కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాల్సిందే..రిటైర్డ్ డిజిపి ఏబీ వెంకటేశ్వరరావు డిమాండ్..కంపెనీల మోసాలు అరికట్టాలి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావునష్టపోతున్న కోకో కౌలు రైతులను ఆదుకోవాలి..ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు..కోకో గింజల ధర నిర్ణయాన్ని బట్టి భవిష్యత్ కార్యాచరణ..ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్‌కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర కోసం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో సోమవరప్పాడు జాతీయ రహదారి వద్ద ఉన్న మోండలీజ్ కంపెనీ కార్యాలయం మరియు గోడౌన్ వద్ద కోకో రైతుల దీక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాలని, కంపెనీల మోసాలు అరికట్టాలని, కోకో రైతులను ఆదుకోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ డిజిపి ఎ.బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర వర్తింపజేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చాక్లెట్ కంపెనీలు లక్షల కోట్లు లాభాలు గడిస్తూ కోకో పంట సాగు చేస్తున్న రైతులను నష్టాలకు గురి చేయడం దారుణమని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా చెప్పినా మోండలీజ్ కంపెనీ యాజమాన్యం ఏ మాత్రం కోకో గింజలు ధర పెంచకుండా మొండిగా వ్యవహరించడం తగదన్నారు. కోకో గింజలకు రోజురోజుకి ధర తగ్గించి వేయడం అన్యాయమన్నారు. ఇప్పటివరకు అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కోకో గింజలు కొనుగోలు చేసి ఇప్పుడు ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతుల నుండి కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం, ఒక్కో కంపెనీ ఒక్కో ధర అమలు చేయడం ఇందులో కుట్ర దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీలు సిండికేట్ గా మారి మార్కెట్ మాయాజాలంతో రైతులను మోసగించడం సహించరానిదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతుల సమక్షంలో చర్చలు జరిపి అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కోకో గింజలకు ధర నిర్ణయించి అమలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై. కేశవరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ గత రెండున్నర నెలలుగా కోకో రైతులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న కంపెనీలు తగిన విధంగా స్పందించకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని విదేశీ కోకో గింజల దిగుమతులు నిలుపుదల చేసి దేశీయంగా రైతుకు ధర కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం, రైతులను దారుణంగా మోసగించడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ కోకో రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదన్నారు. కోకో రైతుల ఉద్యమాన్ని నీరుగార్చాలని చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని, పోలీసు నిర్బంధాలతో కోకో రైతుల ఉద్యమం మరింత తీవ్రం అవుతుందని హెచ్చరించారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర కల్పించి, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో కిలో కో కో గింజలకు ఉన్న ధర రూ.935 రైతులకు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన కోకో గింజలకు కూడా అంతర్జాతీయ మార్కెట్ ధర వర్తింపజేసి వ్యత్యాసపు ధర చెల్లించాలని కోరారు. ఈనెల 19 న గానీ 20న గానీ జరిగే చర్చలను బట్టి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని, న్యాయం జరగకపోతే ఉద్యమ తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్. గోపాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరామయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుడిబండి వీరారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు కాసరనేని విద్యాసాగర్ మాట్లాడుతూ కోకో రైతులంతా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎంతో కష్టపడి రైతు ఉత్పత్తి చేస్తున్న కోకో గింజలకు తగిన ధర ఇవ్వకుండా ఒక్కో కంపెనీ ఒక్కొక ధర అమలు చేస్తూ రైతులను మోసగించి భయపెట్టి కోకో గింజలు కొనుగోలు చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని కోకో రైతులు, కోకో రైతు సంఘం ప్రతినిధుల



సమక్షంలో చర్చలు జరిపి ధర నిర్ణయ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ కోకో రైతులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.కోకో గింజలు కొనుగోలు కంపెనీల కార్యకలాపాలు నిలుపుదల కోకో రైతుల దీక్ష కార్యక్రమంతో పోలీసులు మోండలీజ్ కంపెనీ వద్ద మొహరించారు. పెదవేగి సీఐ,దెందులూరు ఎస్సై,కానిస్టేబుల్స్ తరలివచ్చారు. మండల తహసీల్దార్ సుమతి సమక్షంలో మోండలీజ్ కంపెనీ మేనేజర్ రాజేష్ రామచంద్రన్ తో రిటైర్డ్ డిజిపి ఏబీ వెంకటేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు చర్చలు జరిపారు. ఈనెల 19 గానీ 20గానీ ధర నిర్ణయంపై కంపెనీ యాజమాన్యం చర్చలకు వస్తారని ఆందోళన విరమించాలని కోరారు. అయితే అప్పటివరకు కంపెనీ కార్యకలాపాలు నిలుపుదల చేయాలని రైతు సంఘాల నాయకులు కోరగా అందుకు కంపెనీ మేనేజర్ అంగీకరించారు. మోండలీజ్ కంపెనీ తో పాటు మిగిలిన కంపెనీ కూడా తమ గోడౌన్స్ లో ఉన్న సరుకు బయటకు పంపకుండా కంపెనీల కార్యకలాపాలు నిలుపుదల చేయాలని అన్ని కంపెనీలకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఏ కంపెనీ అయినా ట్రేడర్ అయినా తమ కార్యకలాపాలు కొనసాగిస్తే అక్కడ దీక్ష కార్యక్రమం చేపట్టాలని కోకో రైతులు నిర్ణయిస్తూ తీర్మానం ఆమోదించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు కోనేరు సతీష్ బాబు, పాలడుగు నరసింహారావు, పానుగంటి నరేష్, వంకినేని లక్ష్మీనారాయణ, డి నరేష్, నాగరాజు శ్రీనివాసరాజు వివిధ మండలాల నుంచి వచ్చిన కోకో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం..ఎమ్మెల్యే దగ్గుపాటి

### పరిశుభ్రత అన్నది మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి



**అనంతపురం మే 17 నవభూమి :**గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారని అనంతరం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో ఇవాళ స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే మొక్కలు కూడా నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇల్లు శుభ్రంగా ఉంటే.. వీధి శుభ్రంగా ఉంటుందని.. వీధి శుభ్రంగా ఉంటే ఊరు శుభ్రంగా ఉంటుందని.. ఊరు శుభ్రంగా ఉంటే రాష్ట్రం శుభ్రంగా ఉంటుందని.. రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణ ఆంధ్ర-స్వచంద్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఒక డ్రైన్ క్లీన్ చేసిన పాపాన పోలేదని.. వీధిలైట్లు పోతే వాటిని కూడా మార్చలేదన్నారు. 2014 నుంచి 19మధ్య కాలంలో మంత్రి నారా లోకేష్ ప్రతి విద్యుత్ పోల్ కి ఎల్ఈడి లైట్ ఉండేలా చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఈ పది నెలల కాలంలోనే 35 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. ఈ ఏడాదిలో 100 కోట్లతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి వెంకటనాయుడు, స్పెషల్ ఆఫీసర్ సురేష్, పంచాయితి సెక్రటరీ ప్రవీణ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ వైస్ ప్రెసిడెంట్ ఓబులపతి, టిడిపి నాయకులు రఘు, మాధవి, అశ్విని, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి మైనార్టీ నాయకుడు సైఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో నేడు తిరంగా యాత్ర



**ఆత్మకూరు నవభూమి మే17 :**ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా భారత రక్షణ దళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ ఆత్మకూరులో ఆదివారం సాయంత్రం 4 గంటలకు "తిరంగా యాత్ర "నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజక వర్గంలోని కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం నుండి తిరంగా యాత్ర సాయంత్రం 4 గంటలకు ప్రారంభమై పట్టణంలోని సోమశిల సెంటర్, జంక్షన్ బి ఎస్ ఆర్ సెంటర్ ,పాత బస్టాండ్ మీదుగా సత్రం సెంటర్ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు .అక్కడ మైక్ వాహనం నుండి కూటమి నాయకులు పెహల్గామ్ దాడి ,ఆపరేషన్ సింధూర్ ఘన విజయం గురించి ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి దేశభక్తులు తరలివచ్చి యాత్రలో పాల్గొనాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఏ పార్టీ జెండాకు ర్యాలీలో అనుమతి లేదని, ప్రసంగాల్లో వ్యక్తుల పేర్లు ప్రస్తావన ఉండదని కేవలం జాతీయ జెండా మాత్రమే ప్రదర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉగ్రవాదులపై వీరోచితంగా పోరాడిన మన సైనికులకు యావత్ భారతదేశం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ తిరంగా యాత్ర దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు .మన ఆడ పడుచుల కుంకుమను చెరిపి వేసిన ఉగ్రవాదులపై ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకారం తీర్చుకుని యావత్ ప్రపంచానికి మన దేశ రక్షణ దళాల కీర్తిని చాటడమే తిరంగా యాత్రల లక్ష్యం అన్నారు.భారత్ మాతాకీ జై ,వందేమాతరం నినాదాలతో దేశం ఔన్నత్యం ఖ్యాతిని దశ దిశలో చాటేలా తిరంగా యాత్ర జరుగుతుందన్నారు. ఈ దేశమంతా ఒక్కటిగా భద్రతా దళాలకు, భారత ప్రభుత్వానికి,ప్రధానమంత్రి మోడీకి తోడుగా ఉన్నామని చెప్పేందుకు రాష్ట్రమంత యాత్రలు జరుగుతున్నాయని మంత్రి అన్నారు .విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పురందరేశ్వరి సారథ్యంలో. విజయవాడ నగర వీధుల్లో తిరంగా యాత్ర జరిగిన విధంగా ఆత్మకూరు లో నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈ తిరంగా యాత్రలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి ఆనం కోరారు.

### హామీలు అమలు చేయలేక

## చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్

◆ కక్షసాధింపులో భాగంగానే ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ ◆ అసలైన లిక్కర్ స్కాం ఈ ప్రభుత్వంలోనే జరుగుతోంది
◆ పర్మిట్ రూంలు ఏర్పాటు చేసుకుని విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు ◆ కూటమి ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు



**అనంతపురం, మే 17 నవభూమి :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న కక్షసాధింపు రాజకీయాలకు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయ నాయకులపైనే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్‌లపై కూడా అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. కొందరు అధికారులకు పోస్టింగ్స్ కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల వాళ్లు కూడా విస్తుపోయే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో స్కిల్ స్కాంలో చంద్రబాబును సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేశారని, ఈ ప్రభుత్వంలో ఏదో ఒక విధంగా జగన్‌పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. సర్వీస్‌లో ఉన్న వారినే కాకుండా రిటైర్డ్ అయిన అధికారులను కూడా అరెస్ట్ చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ కార్యదర్శిగా పని చేసిన ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, ఓఎస్డీగా పని చేసిన కృష్ణమోహన్‌రెడ్డిని అరెస్ట్ చేయడం కక్షసాధింపు చర్యల్లో భాగమేనన్నారు. లిక్కర్ వ్యవహారంలో ఆధారాలు లేకపోయినా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకు ఏ డిస్టలరీ ద్వారా మద్యం సరఫరా జరిగిందో అవే డిస్టలరీల నుంచే వైఎస్ జగన్ హయాంలోనూ జరిగాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడా అవే డిస్టిలరీలు మద్యం సరఫరా చేస్తున్నాయని తెలిపారు. వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ ఎలాంటి ఆధారాలు లేకపోయినా..తప్పుడు కేసులు పెడుతూ, అందులో అందరి పేర్లు చేరుస్తూ, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చర్యల కారణంగా భవిష్యత్‌లో రాష్ట్రంలో ఏ అధికారీ పనిచేయలేని పరిస్థితిని తీసుకొస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పనిచేయలేక కొందరు అధికారులు కేంద్ర సర్వీసులకు వెళ్లేందుకు దరఖాస్తులు చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. చివరకు హైకోర్టు జడ్జిలు అక్షింతలు వేసినా ఏమాత్రం సిగ్గు లేకుండా ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తగ్గించాలన్న లక్ష్యంతో కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. ప్రైవేట్ మాఫియాకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వం ద్వారానే మద్యం అమ్మకాలు చేశామని, బెల్ట్‌షాపులను నిర్మూలించామన్నారు. అసలైన మద్యం స్కాం అనేది ఈ కూటమి ప్రభుత్వంలోనే జరుగుతోందన్నారు. అనుమతి ఇచ్చిన దుకాణాల కంటే మూడింతలు అధికంగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోనే పరిస్థితి దారుణంగా ఉందని ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి పత్రికల్లోనే కథనాలు వస్తున్నాయని తెలిపారు. ఏ షాప్‌లో చూసినా అధిక రేట్లకు మద్యం అమ్ముతున్నారన్నారు. అనంతపురంలో ఏ షాప్‌లో చూసినా ఎమ్మార్పీ ధర కంటే రూ.30 వరకు అధికంగా అమ్ముతున్నారని, పర్మిట్ రూంలు కూడా విచ్చలవిడిగా ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కడ చూసినా ఇసుక, మద్యం, మట్టి, కంకర దోపిడీ జరుగుతోందన్నారు. మరోవైపు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితిలో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. తప్పుడు కేసుల్లో జగన్‌ను ఇరికిస్తేనే తమ పార్టీలకు మనుగడ ఉంటుందని కూటమి పార్టీలు భావిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యంపై టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు నమ్మకం లేదని.. భవిష్యత్‌లో ఆ పార్టీలకు ప్రజలు ఓట్లు వేయరని అప్పుడే గ్రహించారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎంతో మంది నియంతలు కాలగర్భంలో కలిశారని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌ను నైతికంగా దెబ్బతీయాలని చూస్తున్నారని తెలిపారు. అక్రమ కేసులు, అరెస్టులు చేసినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుంచి నాయకుల వరకు ఎవరూ భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. కూటమి పార్టీలకు భవిష్యత్‌లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఇప్పటికైనా కక్షసాధింపు రాజకీయాలకు స్వస్తి పలికి ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి పనిచేయండి

◆ పలు శాఖల అభివృద్ధి పనులుపై చర్చ ◆ అధికారుల గైర్ హాజరు పై ఎంపీపీ ఎంపీడీవో ఆగ్రహం




**ఆత్మకూరు నవభూమి మే17 :**మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అందరూ మండల స్థాయి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి బి పద్మజా రెడ్డి తెలిపారు. ఏ ఎస్ పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం ఎంపీపీ శ్రీమతి బి పద్మజా రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని పలు శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పై ఆయా శాఖల అధికారులు సభలో తెలియజేయాలని కోరారు. పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ విద్యాశాఖ ఐసిడిఎస్ పంచాయతీరాజ్ ఈవో పి ఆర్ డి ఏటీఎం ఏపీవో తదితరులు వారి శాఖల పరిధిలో జరుగుతున్న వివిధ పనుల గురించి సభలో చదివి వినిపించారు. తాసిల్దార్ రెవెన్యూ పరిధిలో జరుగుతున్న వివిధ పథకాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎంపీపీ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సమావేశానికి 10 శాఖల మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి రాని అధికారులపై మెమోలు పంపించాలని తెలిపారు. పలు పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా మారిందని కార్యదర్శులు పారిశుధ్యం పై దృష్టి పెట్టి పనులు చేయించాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె ఈఓఆర్డి రమేష్ ను కోరారు. మండలంలో 19 పంచాయితీలు ఉండగా కేవలం 7 మంది మాత్రమే కార్యదర్శులు ఉన్నారని అందువల్ల ఇబ్బందులు ఉన్నాయన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం లో అటెండర్ ల కొరత వల్ల కార్యాలయంలో సకాలంలో పనులు జరగడం లేదని ఎంపీపీ తెలిపారు. జిల్లా అధికారుల స్పందించి సిబ్బంది కొరతను తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీడీవోలతోపాటు తాసిల్దార్, కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పలు శాఖల అధికారులు కార్యదర్శులు ఎంపీటీసీలు సర్పంచులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## అద్దంకి గ్రంథాలయానికి స్థలం కేటాయింపు.. ప్రజల ఐదు దశాబ్దాల కల నెరవేరింది



**అద్దంకి, మే 17 (నవభూమి ):** అద్దంకి ప్రజల ఐదు దశాబ్దాల నాటి ఆకాంక్ష నెరవేరింది. అద్దంకి పట్టణంలో గ్రంథాలయ భవనం నిర్మించుకునేందుకు ఎట్టకేలకు సొంత స్థలం లభించింది. మంత్రి గొట్టిపాటి చొరవతో అద్దంకి ఎమ్మార్వో చరణ్ శనివారం స్థానిక ఎన్ఎస్పి కార్యాలయ ప్రాంగణంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి 10 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ.. గ్రంథాలయ భవన స్థలం కోసం ఎంతోమంది సాహితీ సంస్థల, మేధావులు కృషి చేశారని కొనియాడారు. ప్రత్యేకంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితోనే నేడు స్థలం కేటాయింపు జరిగిందని అన్నారు. సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదు దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించడం పట్ల పలువురు వక్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రరీ ఏరియన్, చుండూరుసుగుణ రావు, రికార్డ్ అసిస్టెంట్ వసుంధర దేవి పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి



**మాడుగుల మే 17 నవభూమి :**మాడుగుల : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం మండలం లోని పోతనపూడి అగ్రహారం , జీ.అగ్రహారం గ్రామాల్లో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి కె.వీరమనాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంచాయితీ లో జరుగుతున్న వివిధ పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు.అనంతరం గ్రామ సచివాలయాలను సందర్శించి , నీటి కుండీలను , సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి , సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ని కలసిన మంత్రి సవితమ్మ



**అనంతపురం మే 17 నవభూమి :**అనంతపురం నగరంలోని జేఎన్టీయూ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనకు విచ్చేశారు. శనివారం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సెక్రెటరీ డా.ఎం.జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాల్గొన్నారు.



# వివాహాలకు సహకరించిన మంత్రి టీజీ భరత్ కుటుంబ సభ్యులు

**కర్నూలు-నవభూమి :** కర్నూలు నగరంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ కుటుంబం ఆధ్వర్యంలో శుక్రవారం 75 జంటలు ఒక్కట య్యాయి. టీజీ వెంకటేశ్ జన్మదినం సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులు శుక్రవారం వివాహాలు చేసుకున్న 75 జంటలకు రూ.80 వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఇప్పటికే వారికి మంగళసూత్రం, వధూవరులకు వస్త్రాలు తదితర సామగ్రిని అందజేశారు. దీంతో వివాహాలు చేసుకున్న జంటలను నగరంలోని మౌర్య ఇన్‌లోని పరిణయ ఫంక్షన్ హాలులో టీజీ వెంకటేశ్ దంపతులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వారు ఎటువంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా ఆరోగ్యంగా ఉంటూ సంసారాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. తన కుమారుడు మంత్రి టీజీ భరత్‌తో పాటూ కుటుంబ సభ్యుల సహకారం ఉన్నందునే తాను సేవా కార్యక్రమాలు నిర్వహించ గలుగుతున్నానని అన్నారు. మంత్రిగా టీజీ భరత్ కూడా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చారని, మంత్రిగా కర్నూలు జిల్లాలో పారిశ్రా మిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. పరిశ్రమలు రాకుండా కొంతమంది అడ్డుపడుతు న్నారని, వారి గురించి తెలుసుకుని అటువంటి వారికి దూరంగా ఉండాలని చెప్పారు.



## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి**



**అనంతపురం, మే 17 : నవభూమి :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వచ్ఛత హి సేవ, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతి మూడవ శనివారం తలపెట్టిన కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణములో పిచ్చి మొక్కలు, చెత్తను తీసివేసి డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి మరియు సిబ్బంది శుభ్రపరిచారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని, పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి అవకాశం ఉంటుందన్నారు. పరిసరాలు పరిశుభ్రత వల్ల అంటువ్యాధులతోపాటు అనేక రకాలైన వ్యాధులను నివారించవచ్చుని, అలాగే దోమల నివారణ సాధ్యపడుతుందని, దోమల వల్ల వచ్చే వ్యాధులను కూడా అరికట్టవచ్చున్నారు. ఇందులో భాగంగా సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్రకు మేము సైతము ముందుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.యుగంధర్, డా.నారాయణస్వామి, డా.అనుపమ జేమ్స్, డా.సురేంద్ర, ఏవో గిరిజ మనోహర్ రావు, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, పియంఓ నాగన్న, సత్యనారాయణ, కార్యాలయ పర్యవేక్షకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, ఎన్వైచ్యం కిషోర్, పనీంద్ర, సిబ్బంది కమలాకర్, సురేష్, పవన్, మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వక భేటి





**అనంత పురం మే 17 నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవానికి ఛాన్స్ లర్ హోదాలో హాజరైన గవర్నర్ అబ్దుల్ నజీర్ ని మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీ లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆర్.అండ్.బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం జేఎన్టీయూలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పలు అంశాల పై గవర్నర్ అబ్దుల్ నజీర్ తో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చర్చించారు.

## సత్యవరంలో మెరుగుపడ్డ పరిస్థితులు



**మాడుగుల మే 17 నవభూమి** :మాడుగుల : మండలం లోని సత్యవరం గ్రామంలో గురువారం కురిసిన వర్షానికి , ఈదురు గాలులకు పెద్ద ఎత్తున చెట్లు విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. వర్షం కారణంగా నెల కొరిగిన విద్యుత్ స్థంబాల వల విద్యుత్ లేక గ్రామం లో చీకటిని అలముకుంది.అలాగే గ్రామం లో అనేక చోట్ల చెట్లు , 27 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.అలాగే గ్రామం లో రెండు చోట్ల విద్యుత్ ట్రాన్ఫ్సార్మర్లు కూడా దెబ్బతిన్నాయి. తహసీల్దార్ కె.రమాదేవి , విద్యుత్ అధికారులు సందర్శించారు. శుక్రవారం సాయంత్రం వరకు గ్రామం లో చీకటి అలముకుంది.

## గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు



**మాడుగుల మే 17 నవభూమి :**మాడుగుల : మండలం లోని సాగరం , జి.అగ్రహారం గ్రామాల్లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పంచాయితీల్లో పేరుకుపోయిన చెత్తా , చెదారాన్ని తొలగించించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఓ కె.అప్పారావు పరిశీలించారు.ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు.అనంతరం సాగరం గ్రామం లో ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఉపాధి హామీ శ్రామికులకు త్వరగా పనిలోకి వచ్చి , ఎండ తీవ్రత ఎక్కువ కాకముందే వెళ్ళి పోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వసతులు

# కల్పించేందుకు కృషి చేస్తున్నాం

◆ **ప్రభుత్వ వైద్యశాలలో నూతనం ఫిజియోథెరపీ బ్లాక్‌ను ప్రారంభించిన కలెక్టర్ ఆనంద్**





**నెల్లూరు,మే 17,(నవభూమి):**:ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వసతులతో నాణ్యమైన వైద్యసేవలు అందించేందకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు.శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ బ్లాక్‌ను కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు.ఫిజియోథెరపీ ఎక్విప్‌మెంట్‌ను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసు కున్న కలెక్టర్, ఆసుపత్రిలో పలు విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.తాను బాధ్యతలు చేపట్టినప్పుడు వేస్ట్ డిస్పోజల్ సమస్య వుందని, దానిని కూడా పరిష్కరించినట్లు చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటుచేసినట్లు చెప్పారు.అందుబాటులో వున్న నిధులతో ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.ఆసుపత్రిలో వైద్యసేవలు, వసతుల పర్యవేక్షణకు ఒక డిప్యూటీ కలెక్టర్‌ను కూడా ప్రభుత్వం నియమించినట్లు చెప్పారు.ఆసుపత్రిలో డిప్యూటీ కలెక్టర్‌కు ఒక ప్రత్యేక కార్యాలయం కూడా ఏర్పాటు చేశామని,ఆసుపత్రి ప్రాంగణంలో పలుచోట్ల వారి ఫోన్‌నెంబరును డిస్‌ప్లే చేసినట్లు చెప్పారు. రోగులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా డిప్యూటీ కలెక్టర్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్న ఆరోగ్యశ్రీ సేవలను జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. నెల్లూరు నగరంలోని పలువురు ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దాతలు,పారిశ్రామికవేత్తలు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు,ప్రభుత్వ సహకారంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మడపర్తి శ్రీనివాసులు, మొగరాల సురేష్,ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర,వైద్యులు మస్తాన్‌బాషా,గోవిందు, గీతాదేవి,ఫిజియోథెరపీ వైద్యులు జాహ్నవి,లహరి, ఎం ఎస్తేర్,పద్మ,వినయ్‌కుమార్,స్పందన,చంద్రకళ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్లాండ్ వైఎస్ఆర్సిపి గ్లోబల్ కనెక్ట్ సమావేశం విజయవంతం

◆ **జగనన్న పాలన అంటే మాటలు కాదు సంక్షేమం, అభివృద్ధి, నిజాయితీ: ఆలూరు సాంబ శివారెడ్డి**




**అనంతపురం మే 17 నవభూమి :**వైస్సార్సీపీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ఆక్లాండ్‌లో (న్యూజిలాండ్) గ్లోబల్ కనెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్రులు హాజరై తమ మద్దతును తెలిపారు.ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ%ౌ% జగనన్న పాలన అంటే మాటలు కాదు ు సంక్షేమం, అభివృద్ధి, నిజాయితీ కలసిన ప్రజా పాలన అన్నారు. జగనన్న పరిపాలన ు గణాంకాలతో ధృవీకరించబడిన అభివృద్ధి అన్నారు.పాలనా రంగంలో: 15,004 గ్రామ/వార్డ్ సచివాలయాల్ను2.6 లక్షల వాలంటీర్లు సేవల్లో,స్పందన ద్వారా లక్షలమంది సమస్యలు పరిష్కారించ బడ్డాయన్నారు.ఆరోగ్య రంగంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ్ను ఆరోగ్యశ్రీ పరిధి 3,000 పై చికిత్సలకు పైకి విస్తరణ10,000 వై యస్ ఆర్ ఆరోగ్య క్లినిక్స్ ను తీసుకొచ్చి వైద్యరంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు.విద్యా రంగంలో నాడు%-%నేడు ద్వారా 50,000 పైగా పాఠశాలలు ఆధునీకరణ, ట్యాబ్‌లు, బైజూస్ కంటెంట్, టో ఈ ఎఫ్ ఎల్, సి బి ఎస్ ఈ సిలబస్,అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా లక్షల మందికి లబ్ధిని చేర్చారన్నారు.ఆర్థికాభివృద్ధిలో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు,రూ.4.47 లక్షల కోట్ల డిబిటి ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేసారన్నారు. రూ.6.16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 28.89 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు,వృద్ధిరేటు ు 11.43% (దేశంలో నెంబర్ వన్)స్థానంలో నిలిపారన్నారు.జగన్నన్న పాలనలో జరిగిన రాష్ట్ర అభివృద్ధికి ఆధారంగా కాగ్ నివేదికలు, కేంద్ర గణాంకాలు ఉన్నాయన్నారు.విపక్షాల అబద్ధ ప్రచారం పై స్పందిస్తూ లిక్కర్ కేసు నకిలీ రాజకీయ కుట్ర, టీడీపీ,జనసేన కూటమి తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం..... ఇవన్నీ ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేసే ప్రయత్నాలేనని అన్నారు.ఎన్ఆర్ఐలు సోషల్ మీడియా పాత్రపై పిలుపు.మీ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు ప్రజలకు నిజం చెప్పే ఆయుధం." అన్నారు. సోషల్ మీడియాలో నిజాలు చెప్పు, పచ్చ మీడియాను ఎదుర్కొనాలన్నారు. జగనన్న నాయకత్వం ఎలా ఉంటుందో ప్రపంచానికి తెలియజేయాలి.నిజం మాట్లాడే గొంతులుగా, అభివృద్ధిని ప్రదర్శించే వేదికలుగా ఎన్ఆర్ఐలు ముందుకు రావాలి.ఆక్లాండ్ మీటింగ్ చాలా ఉత్సాహంగా జరిగిందని ఈ స్ఫూర్తిని సింగపూర్ మీటింగ్‌కి తీసుకెళ్తున్నానని ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ న్యూజిలాండ్ కన్వీనర్ బుజ్జిబాబు, కో-కన్వీనర్లైన ఆనంద్ ఎద్దుల, సమంత్ దేగాపూడి నేతృత్వం వహించారు. అలానే కృష్ణారెడ్డి, గోవర్ధన్ మల్లెల, బాలవేణు బీరం, జగదీశ్వరరెడ్డి, రఘునాథరెడ్డి తదితర సీనియర్ వైఎస్సార్సీపీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో మొక్కలు పెంచాలి

**వేగేశన నరేంద్ర వర్మ**







**బాపట్ల-నవభూమి** :నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత,పచ్చదనం,పరిసరాల పరిశుభ్రతను జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకునే దిశగా అవగాహన పెంచుకోవాలని ఇళ్లు, పరిసర ప్రాంతాలలో మొక్కలు పెంచుట ద్వారా వాతావరణ ఉష్ణోగ్రతలు తగ్గించుటకు కృషిచేయాలని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు. వేగేశన నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈ నెలలో బీట్ ది హీట్ నినాదంతో నిర్వహించారు. శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణం 9వ వార్డు చిల్లర గొల్లపాలెం, మూర్తి రక్షణ నగర లో నిర్వహించిన కార్యక్రమంలో శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ గారు ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల మాట్లాడుతూ వేగేశన నరేంద్ర వర్మ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మే నెలలో వేడిని తగ్గించండి ఇతివృత్తానికి అనుగుణంగా విస్తృతంగా కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ స్థిరత్వం, సమాజ వాతావరణం స్థితిస్థాపనను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ మూడవ శనివారం వేడి ప్రభావాలను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన పెంచేందుకు మొక్కలను నాటాలని అన్నారు. మే నెల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నట్లు వాతావరణ శాఖ తెలుపుతుందని వృద్ధులు, పిల్లలు, కార్మికులు, బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశాలు, ఇండ్ల కాలనీలో ఇతర నిర్మాణ పనులు జరుగుతున్న ఆయా ప్రాంతాలలో డ్వామా సంబంధిత శాఖల అధికారులు చలి వేంద్రాలు, షెడ్ నెట్లు ఏర్పాటు, వైద్య శిబిరాలను నిర్వహించారన్నారు .ప్రభుత్వ కార్యాలయాలు తక్కువ ఆదాయ గృహాల పైక ప్పులపై సోలార్ రిఫ్లక్టివ్ వైట్ పెయింట్లను ప్రోత్స హించడం ద్వారా ఇండోర్ ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. బౌగోళిక మార్పుల కారణంగా వాతావరణంలో విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.ఓ గంగాధర్ గౌడ్ ,ఆర్.డి.ఓ.. పి. గ్లోరియా ,మండల స్పెషల్ ఆఫీసర్ శివ లీల , తహసిల్దార్ , షేక్.సలీమా ,మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు , పురపాలక సంఘ సిబ్బంది,వార్డు ప్రజలు,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా తిరంగా యాత్ర ర్యాలీ

**మర్రిపాడు (నవభూమి) :**పహాల్గాం దాడిలో వీరమరణం చెందిన సైనికుల జ్ఞాపకార్థం గౌరవ సూచకంగా మరియు మన భారత సైనికులు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా నేడు ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలోని ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ప్రారంభిస్తారని టిడిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్ నాయుడు ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం సరిహద్దుల్లో ప్రాణాలు ఫలంగా పెట్టి ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు తిరంగా యాత్ర ర్యాలీ సోమశిల రోడ్ సెంటర్ బిఎస్ఆర్ సెంటర్ పాత బస్టాండ్ సెంటర్ మీదుగా సత్రం సెంటర్ వరకు అన్ని వర్గాల ప్రజలతో కలిసి తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహిస్తారు అనంతరం సాయంత్రం 05.30 నిమిషాలకు సత్రం సెంటర్ నందు మాజీ సైనికులతో కలిసి ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి అత్యధిక పాల్గొంటారని నేను అన్నారు.కావున మన దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు,వ్యాపార,ఉద్యోగ,విద్యార్థి,మహిళా వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని అందరి మద్దతున ఈ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు

## భావితరాల కోసం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

**జిల్లా ఎస్పీ తుషార్ దూడి**



**బాపట్ల-నవభూమి :**భావితరాల ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మే 17న శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లు, కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జిల్లా పోలీసులు నిర్వహించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలు పరిశుభ్రం చేశారు. గుణపం, పారలు, చీపురులు చేతబట్టి పిచ్చి మొక్కలు తొలగించారు. చెట్లకు పాదులు తీసి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలలో 3వ శనివారం నిర్వహించబడుతుందన్నారు. స్వచ్ఛత అంటే కేవలం శుభ్రత మాత్రమే కాదు అది మన అభివృద్ధికి పునాదని, శుభ్రమైన పరిసరాలు మన ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు. పోలీస్ స్టేషన్ కార్యాలయల పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. పరిశుభ్రమైన పర్యావరణం మానసిక ప్రశాంతతను పెంచుతుందన్నారు. ఇది పోలీస్ సిబ్బంది పనితీరుపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. ప్రస్తుతం వేసవి కాలం కనుక సహజమైన చల్లదనం కోసం టెర్రస్ లపై ఆకర్షణీయమైన, ఆరోగ్యకరమైన మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పక్షుల దాహార్తి తీర్చేందుకు గోడలు, టెర్రస్ లపై చిన్న మట్టి పాత్రలలో పక్షులు తాగేవిధంగా నీటిని ఏర్పాటు చెయ్యాలన్నారు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మనం ఇప్పుడు నాటే చెట్లు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఇస్తాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఎఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఆర్.ఐ మౌలుద్దీన్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కామల వద్ద రోడ్డు ప్రమాదం ఒకరు మృతి



**అమలాపురం .మే17. నవభూమి.:** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సమీపంలోని ముక్కామల వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికులు కథనం ప్రకారం అమలాపురం కు చెందిన వారు వాడపల్లి వెంకటేశ్వర స్వామిదర్శి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ముక్కామల వద్ద ఆర్టీసీ బస్సు కారును ఢీ కొట్టిందన్నారు వీరంతా అమలాపురం వాసులుగా గుర్తించడం జరిగిందన్నారు ప్రమాదంలో దొమ్మేటి రేఖ 40 మృతి చెందగా గాయాలు పాలైన వారిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఎండవేడిమిని తట్టుకునేవిధంగా తగుజాగ్రత్తలు పాటించాలి

**ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం**



**అమలాపురం . మే 17నవభూమి** :ఎండవేడిమిని తట్టుకునేవిధంగా ప్రజలంతా ముందుజాగ్రత్తచర్యలు తీసుకోవలసి వుందని ఆర్ టిసి ఇ డి విజయరత్నం అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం అమలాపురం ఆర్ టిసి డిపో ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎండ వేడిమిని తగ్గించి చల్లదనంతోపాటు మంచి ఆక్సిజెన్ ను మొక్కలు అందిస్తాయన్నారు. డిపో సిబ్బందితో కలసి బీట్ ది హీట్ నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సిబ్బందికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు చల్లని పానీయాలు అందజేసారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ జి ఆర్ ఎల్ దేవి అసిస్టెంట్ మేనేజర్ ప్రతిమాకుమారి ఒ పి ఆర్ ఎస్ సూపర్వైజర్ వరహాలబాబు సిబ్బంది పాల్గొన్నారు..

## బ్యాంకులలో తీసుకున్న రుణాలు చెల్లించకపోతే ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం



**అమలాపురం. మే17 ( నవ భూమి ప్రతినిధి ) :**బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని తిరిగి చెల్లించక పోవడం వల్ల బ్యాంకులు నష్టపోతున్నాయని పిసిసి సభ్యుడు రుద్రారాజు గోపాల కృష్ణ రాజు ఆవేదన వ్యక్తం చేసినారు. శనివారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ రుణాలు తీసుకుని ఎగ్గొట్టిన కార్పొరేటర్ల బకాయిలు సుమారుగా 69 వేల కోట్లు బ్యాంకు లు రద్దు చేశాయని ఆర్ టి ఐ చట్టం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరాలను వెల్లడించిందని ఆయన అన్నారు. రుణాలు తీసుకున్న వారి వద్ద నుండి తీసుకున్న ఆస్తులను జప్తు చేసి వాటిని అమ్మి రికవరీ చేసుకోవాల్సిన బాధ్యత బ్యాంకులకు ఉందని, అలా చేయకుండా రుణాలను రద్దు చేయటం వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్నారు . రుణం రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని గోపాల కృష్ణ రాజు ప్రశ్నించారు. బ్యాంకులు రద్దు చేసిన సొమ్ము ప్రజల సొమ్ము అని బ్యాంకులో రుణాలు తీసుకున్న వారు సక్రంగా చెల్లించాలన్నారు. ఇటువంటి సంఘటన వల్ల పలుకబడి కలిగినవారు కూడా ఎగవేయడానికి బ్యాంకు లు దోహతపడుతున్నాయని ఆయన విమర్శించారు. ఇలా రద్దు చేసుకుంటూ పోతే బ్యాంకింగ్ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుందని, రాబోయే రోజులలో బ్యాంకుల నుండి రుణం తీసుకునే వ్యక్తుల వద్ద నుండి నిబంధనలు కఠినంగా అమలు చేయటానికి, బ్యాంకింగ్ వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

నవభూమి
www.navabhoomi.in
10 | విజయవాడ
ఆదివారం
18,మే,2025

# మరికొన్ని ప్రాంతాలకు నైరుతి విస్తరణ

**విశాఖపట్నం-నవభూమి:** దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమరిన్ ప్రాంతం, దక్షిణ బంగాళాఖాతంలో పలు ప్రాంతాలు, అండమాన్ దీవులు, అండమాన్ సముద్రంలో మిగిలిన భాగాలు, తూర్పుమధ్య బంగాళాఖాతంలో కొన్ని ప్రాంతాల వరకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు, నాలుగు రోజుల్లో దక్షిణమధ్య, ఈశాన్య బంగాళాఖాతం, అరేబియా సముద్రం, కొమరిన్‌లో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని శనివారం భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. ఈ నెల 21వ తేదీకల్లా కర్ణాటకను ఆనుకొని తూర్పు మధ్య అరేబియా సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఆవరిస్తుందని, దాని ప్రభావంతో 22న అల్పపీడనం ఏర్పడుతుందని, ఆ తరువాత ఇది బలపడి వాయవ్యదిశగా పయనిస్తుందని తెలిపింది. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం నుంచి మధ్య కోస్తాంధ్ర వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. దీని ప్రభావంతో శనివారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. చిత్తూరు జిల్లా దామోదర మహారాజపురంలో 49, ప్రకాశం జిల్లా డీజీపేటలో 47.7, కర్నూలులో 46.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనేకచోట్ల ఉక్కపోత పెరిగింది.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**బాపట్ల - నవభూమి :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం వేమూరులో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రాష్ట్ర సమాచార శాఖ,గృహ నిర్మాణాల శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈనెల ఎండ తీవ్రతను తగ్గించుటకు తీసుకోవాల్సిన చర్యలు అనే అంశంపై నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత వేమూరులోని నందమూరి బసవ తారక రామా బస్ షెల్టర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా ఇన్చార్జి మంత్రి , వేమూరు శాసనసభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. బస్సు షెల్టర్ నుండి ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ బస్సు షెల్టర్ నుండి రైల్వే గేట్ సెంటర్ వరకు జరిగింది. రైల్వే గేట్ సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా ఇన్చార్జి మంత్రి , వేమూరు శాసనసభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడ నుండి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా ఇన్చార్జి మంత్రి, వేమూరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, బాపుడా చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డును పరిశుభ్రం చేశారు, రైతులకు వ్యవసాయ సాగు యంత్రాలను అందించారు.పర్యావరణ పరిరక్షణకు గాను చెట్లను నాటారు. డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బంది మానవహారాన్ని ఏర్పాటు చేశారు. మానవహారం ఏర్పాటు చేసిన సిబ్బంది, జిల్లా అధికారులు , పట్టణ ప్రజలతో ఆయన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్టీఆర్ కళావేదికలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, ఈరోజు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రెండు కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశ సరిహద్దులలో ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు,ప్రాణాలకు తెగించి పోరాడిన త్రివిధ దళాలకు అండగా ఉన్నామంటూ తిరంగా ర్యాలీ నిర్వహించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిబంధనతో, ప్రాముఖ్యతతో రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో ఈరోజు నిర్వహించడమైనదని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూరి కార్యక్రమంలో సాయుధ దళాలు, జవాన్లు చూపిన ధైర్య సాహసాలకు మన దేశ ప్రతిష్టను ఇనుమడించే విధంగా వారు పోరాడిన తీరుకు భారత దేశ ప్రజలందరూ బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మేమున్నాం మీ వెనుక అనే ధైర్యాన్ని కలిగించాల్సి ఉందన్నారు. జమ్మూ కాశ్మీర్ భూతల స్వర్గం అని అంటారన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీనగర్ అందాలని చూడాలని కోరుకునే వారన్నారు. దురదృష్టం ఆ అందమైన రాష్ట్రాన్ని కొంతమంది ఉగ్రవాదులు కేవలం భారతదేశాన్ని అస్థిరపరచాలని, అలజడి సృష్టించాలని,అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని మనందరికీ తెలుసునన్నారు. కాశ్మీర్ అందాలని తిలకించడానికి వచ్చిన పర్యాటకులను పెహల్గాంలో ఉగ్రవాదులు 26 మందిని అతి దారుణంగా, కిరాతకంగా, అమానుషంగా కాల్చి చంపిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఇటువంటి చర్యలను తిప్పి కొట్టడానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ ద్వారా త్రివిధ దళాలు పాకిస్తాన్లోని 9 ఉగ్రవాద శిబిరాలను కేవలం 25 నిమిషాల్లో నేలమట్టం చేశాయని ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్ కు సంబంధించి పాకిస్తాన్ కవ్వింపు చర్యలను ప్రపంచ దేశాలకు తెలియజేసి వారి మద్దతును భారత ప్రభుత్వం కూడగట్టిందని అన్నారు. కాల్పుల విరమణ నియమాలను ఉల్లంఘించి పాకిస్తాన్ చేసిన దాడుల్లో 23 సంవత్సరాల మన రాష్ట్ర యువకుడు మురళి నాయక్ వీరమరణం పొందారని ఆయన తెలిపారు. అదేవిధంగా అనేకమంది ఈ దాడుల్లో వీరమరణం పొందారని వారికి నివాళులర్పిస్తూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, బాసటగా నిలవాలన్నారు.ఉగ్రవాదాన్ని అంతమొందించుటలో భారత ప్రభుత్వానికి మనందరం అండగా ఉండాలని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని చాలా బాధ్యతగా నిర్వహిస్తున్నారని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా







లేకపోవడం వలన అనేక రోగాలకు గురై వైద్యం కొరకు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. తద్వారా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెత్త నుండి గ్రీన్ ఎనర్జీ, బయో గ్యాస్, ఎరువులు తయారు చేస్తుందని ఆయన తెలిపారు. చెత్తను ఒకచోట చేర్చి వాటిని పంచాయతీ, మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, ఎక్కడపడితే అక్కడ వేసి పరిసరాలను అపరిశుభ్రం చేయకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, పెహల్గాం లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు ఆయన నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మన దేశ జవానులు శత్రుదేశానికి గుక్క తిప్పుకోకుండా వారిని పూర్తిస్థాయిలో మెడలు వంచి చాలా బలమైన జవాబు ఇచ్చిందని అన్నారు.గతంలో యుద్ధాలలో రక్తపాతం అధికంగా ఉండి సైనికులు ఎక్కువగా చనిపోయే పరిస్థితి ఉండేదని అన్నారు. ఈనాడు ఆధునిక సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో టెక్నాలజీ ఎవరి సొంతమో విజయం వారి సొంతమని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతిక యంత్రాల సహాయంతో శత్రువుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం జరిగిందన్నారు. శత్రు దేశాల ఉగ్రవాదులను మట్టు పెట్టడంలో మన దేశ రక్షణ రంగం వారి అమ్ముల పొదలో ఉన్నటువంటి విలువైన సాంకేతిక పరికరాలతో ఉగ్రవాద చర్యలను తిప్పికొట్టడం జరిగినదని అన్నారు. పాకిస్తాన్లోని 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. ఉగ్రవాద చర్యలు చేయకుండా బలంగా సమాధానం ఇచ్చామన్నారు. ఈ క్రమంలో అనేక మంది వీరమరణం పొందారన్నారు. సింధూర్ లో పాల్గొని వీరమరణం పొందిన కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ,మనందరం వారి వెంట ఉన్నామని తెలియజేసే కార్యక్రమమే సింధూర్ తిరంగా ర్యాలీ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పరిపాలన దక్షతో చేపట్టిన కార్యక్రమంలో ముఖ్యమైన కార్యక్రమం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అని ఆయన అన్నారు. మన ఇంటి,వీధి, గ్రామ, పట్టణ, వార్డు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎక్కడ పరిశుభ్రం ఉంటే అక్కడ దేవతలు సంచరిస్తారని, ఎక్కడ మురికి, నిర్లక్ష్యం తాండవిస్తుందో అక్కడ దారిద్ర్యం తాండవిస్తుందని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు వారి ఇంట్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకరమైన వస్తువులు అనే మూడు రకాలుగా విభజించాలని ఆయన అన్నారు. వీటి కొరకు ప్రభుత్వం మూడు రంగులలో బుట్టలను ఉచితంగా అందజేస్తుందని ఆయన అన్నారు. వీటి కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది తెలిపారు. తడి చెత్తను ఆకుపచ్చ బుట్టలో,పొడి చెత్తను బ్లూ రంగు బుట్టలో,ప్రమాదకరమైన వస్తువులను ఎరుపు రంగు బుట్టలో అందజేయాలన్నారు. ఈ విధంగా అందజేయటం వలన వాటిని నిర్మూలించడం, మరలా ఉపయోగపడే విధంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా చేయకపోవడం వలన రాబోయే రోజుల్లో అతిపెద్ద సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ విషయంలో ప్రతి ఇల్లు, ప్రతి గృహిణి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడి చెత్తను కుల్లబెట్టి రైతులకు ఎరువులుగా ఇవ్వటం జరుగుతుందన్నారు. పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రమాదకర వస్తువులను ( సూదులు, మందులు, బ్యాటరీలు మొదలైనవి ) వీటిని పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బంది కలగకుండా నిర్వీర్యం చేయుటకు అవకాశం ఏర్పడుతుందన్నారు. పంచాయతీ , మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి మూడు రకాలుగా చెత్తను సేకరించాలన్నారు. గృహిణులు ఈ చెత్తను సిబ్బందికి అందజేయాలే తప్ప ఎక్కడ పడితే అక్కడ పార వేయకూడదని అన్నారు. ఎక్కడ పడితే అక్కడ పారవేసిన ఎడల అపరిశుభ్రత ఏర్పడుతుందని దాని ద్వారా చాలా ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. భారతదేశం ప్రపంచంలో ఐదువ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని,ఈ క్రమంలో మనందరం మంచి అలవాట్ల అవలంబించుకోవాలన్నారు. మనం పరిశుభ్రమైన,ఆహ్లాదకరమైన వాతావరణంలో మన ప్రాంతాన్ని తీర్చిదిద్దుకునే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తో పాటు ఇటీవల పెహల్గాం గ్రామంలో యాత్రికలపై ఉగ్రదాడికి సంబంధించి నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవరాలిని నియోజకవర్గంలో సింధూర్ తిరంగా ర్యాలీగా జరుపుకున్నామని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలు గడిచినా, అప్పటినుండి ఇప్పటివరకు పాకిస్తాన్ మన దేశం పై విషయం చిమ్ముతూనే ఉందని ఆయన అన్నారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశం, అభివృద్ధి చెందడానికి, అభివృద్ధి చెందిన దేశంగా పిలవడానికి రాబోయే రోజుల్లో అగ్రరాజ్యాలలో మూడింటిలో ఒకటిగా అవతరించే పరిస్థితి ఉందని అందరికీ తెలుసన్నారు. ఇంత ప్రజాస్వామ్య విలువలతో ముందుకు పోయే దేశంలో అశాంతి, అలజడి సృష్టించాలని నిత్యం ఉగ్రదాడులతో ప్రేరేపించి మన దేశం పై ప్రత్యామ్న యుద్ధాన్ని పాకిస్తాన్ ప్రేరేపిస్తుందన్నారు. వారు చేసిన ప్రతి చర్యను మన దేశ సైన్యం తిప్పికొడుతూనే ఉందన్నారు. ఇటీవల జరిగిన సంఘటన దేశంలోని ప్రజలందరినీ కలిచివేసిందన్నారు. 26 మంది అమాయక యాత్రికులను ఉగ్రవాదులు కాల్చి చంపారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉగ్రదాడులను ప్రేరేపించిన పాకిస్తాన్ కు బుద్ధి చెప్పే క్రమంలో పాకిస్థాన్లోని ఉగ్రస్తావరాలను 23 నిమిషాల్లో ధ్వంసం చేయగలిగామన్నారు. భారతదేశం ఎప్పుడు యుద్ధం కోరుకోదని, శాంతికాముఖ దేశమని అన్నారు. ఎదుటివారు రెచ్చగొడుతూ దేశంలో అశాంతి నెలకొల్పినప్పుడు చూస్తూ ఊరుకోమని అన్నారు, ఈ పరిస్థితుల్లో భారతదేశం పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో త్రివిధ దళాలు ఎంతో చాకచక్యంగా వ్యవహరించాయని ఈ సందర్భంగా గర్వంగా చెబుతున్నానని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూరిలో పాల్గొని వీరమరణం పొందిన వారికి నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకి సానుభూతిని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన విధంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన అన్నారు. ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో మన భావితరాలు ఎదగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బాపుడా చైర్మన్ శలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రపంచ ఆవిష్కరణలకు కేంద్రంగా ఏపీ

### అనంతపురం జేఎన్టీయూ స్నాతకోత్సవంలో గవర్నర్

**అనంతపురం-నవభూమి:** ప్రపంచ ఆవిష్కరణలకు కేంద్రంగా, పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ వేదిక కానుందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. అనంతపురం జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ సుదర్శనరావు అధ్యక్షతన, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చాన్సలర్ హోదాలో గవర్నర్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ఐఐటీ కాన్పూర్ విశ్రాంత ప్రొఫెసర్ ఎంఆర్ మాధవ్ హాజరయ్యారు. ముందుగా హైదరాబాద్ లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యనారాయణ చావాకు గవర్నర్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఆ తరువాత 41 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 40,109 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. 'ప్రపంచం మీ ఆలోచనలు, మీ నాయకత్వం కోసం ఎదురుచూస్తోంది. వినయంతో ముందుకు సాగి వర్సిటీ అత్యున్నత వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి' అని విద్యార్థులకు గవర్నర్ సూచించారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ, క్వాంటం కంప్యూటింగ్ హబ్‌ను స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు ప్రకటించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని అధిగమించేలా రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణాంధ్ర-2047 విజన్ ఉందని అన్నారు. 2047 నాటికి ఆర్థికశ్రేయస్సు, సాంకేతిక పురోగతి, సామాజిక సమానత్వం, పర్యావరణ స్థిరత్వాన్ని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం రోడ్‌మ్యాప్ రూపొందించిందని తెలిపారు. 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కొని, అవకాశాలను అందుకునేలా యువతను సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యలో సంస్కరణలకు ప్రాధాన్యం ఇస్తోందని గవర్నర్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)కు అనుగుణంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శనరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ క్రిష్ట య్య, వర్సిటీ అధ్యాపకులు సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి హరి జవహర్‌లాల్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కలెక్టర్ వినోద్‌కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి, పుట్టపర్తి ఎమ్మె ల్యే పల్లె సింధూరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కవి కలేకూరి ప్రసాద్ 10వ వర్ధంతి నివాళులు

**బాపట్ల - నవభూమి :** కలేకూరి ప్రసాద్ (యువక) ప్రముఖ కవి, సినీ గీత రచయిత, సాహితీ విమర్శకుడు, మార్క్సిస్టు విశ్లేషకుడు, దళిత ఉద్యమకారుడు. జననాట్యమండలి, విప్లవ రచయితల సంఘంలో పనిచేశారు. ప్రసాద్ 1964 అక్టోబర్ 25వ తేదీన కృష్ణా జిల్లా, కంచికచెర్లలో జన్మించాడు. ఆయన తల్లి తండ్రులు లలితా సరోజిని, శ్రీనివాసరావులు ఇద్దరూ ఉపాధ్యాయులే. శ్రీరాములయ్య సినిమాలో వాడిన భూమికి పచ్చాని రంగేసినట్లు అమ్మలాలో.. పాట కారంచేడును ఉద్దేశించి రాసినదే. టంగుటూరులో నవవధువు ఇందిర హత్యకు గురైన సమయంలో ఆయన కర్మభూమిలో పూసిన ఓ పువ్వా.. విరిసీ విరియని ఓ చిరునవ్వా.. పాట రాసి మహిళా ఉద్యమానికి వూపిరిలూదారు. దర్బన్‌లో జాతి వివక్షపై జరిగిన చారిత్రక అంతర్జాతీయ సదస్సులో కలేకూరి పాల్గొన్నారు. అప్పటి క్యూబా అధ్యక్షుడు ఫీడెల్ కాస్ట్రో సైతం తన ఉపన్యాసాన్ని ఆసక్తిగా విన్నారని కలేకూరి పలు సందర్భాల్లో చెప్పేవారు.యువక అనే కలం పేరుతో కలేకూరి ప్రసాద్ రాసిన కవితలు ఎంతోమందిని కదిలించాయి. మండుతున్న చుండూరు, దళిత కవిత్వం లాంటి కవితా సంకలనాల్లో ఆయన కవితలు చోటుచేసుకున్నాయి. ప్రసాద్ రాసిన పాటలను పలు చిత్రాలకు ఉపయోగించుకున్నారు. 'కర్మభూమిలో పూచిన ఓ పువ్వా'.. 'భూమికి పచ్చాని రంగేసినట్టూ', చిన్ని చిన్ని ఆశలే చిందులేయగా తదితర గీతాలు బహు ప్రాచుర్యం పొందాయి. ఉద్యమ అవసరాల కోసం పలు పత్రికలకు సంపాదకత్వం వహించారు. ఇంగ్లీష్ భాషపై మంచి పట్టున్న ఆయన విదేశీ సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించారు. స్వామి ధర్మతీర్థ రచించిన హిందూ సామ్రాజ్యవాద చరిత్ర పుస్తకాన్ని తెలుగులోకి తెచ్చారు. ఆ అనువాదం దాదాపు పది ముద్రణలు పొందింది. తెలుగులో రాచమల్లు రామచంద్రారెడ్డి తర్వాత ఆ స్థాయిలో అనువాదాలు చేసిన ఘనత కలేకూరికే దక్కుతుంది. కొంతకాలం సబ్ ఎడిటర్‌గానూ పనిచేశారు.ఇంతటి మహాకవి మద్యానికి బానిసగా మారి ఆరోగ్యం పాడు చేసుకున్నారు. కలేకూరు ప్రసాద్ అనారోగ్యంతో 2013 మే 17 న ఒంగోలులో మరణించారు .కలేకూరి ప్రసాద్ అన్న కలం పేరు (యువక )ప్రముఖ కవి, సినీ గీత రచయిత, సాహితీ విమర్శకుడు, మార్క్సిస్టు విశ్లేషకుడు, దళిత ఉద్యమకారుడు. జననాట్యమండలి, విప్లవ






రచయితల సంఘంలో పనిచేశారు.కలేకూరి ప్రసాద్ అన్న 1964 అక్టోబర్ 25వ తేదీన కృష్ణా జిల్లా, కంచికచెర్లలో జన్మించాడు. ఆయన తల్లి తండ్రులు లలితా సరోజిని, శ్రీనివాసరావులు ఇద్దరూ ఉపాధ్యాయులే. కలేకూరి ప్రసాద్ తమ గ్రామంలో కంచికచర్ల కోటేశు అనే యువకుడ్ని పెత్తందార్లు సజీవదహనం చేయడంతో చలించిపోయి పీపుల్స్‌వార్ ఉద్యమంలో చేరారు. పార్టీ రాజకీయ పాఠశాలల్లో బోధకుడిగా పనిచేశారు. కారంచేడులో దళితుల మారణకాండతో దళిత ఉద్యమాల్లో పనిచేశారు. మే 17, 2013 న ఈ లోకం నుండి శాశ్వతంగా దూరం అయ్యారు.ప్రభుత్వ భూమి పేదలకు పంపిణీ ప్రజాశక్తి వేసిన పుస్తకం తెలుగులో అచ్చు వెయ్యడం దానికి ముందు మాట కెవిపియస్ వ్యవస్థాపక కన్వీనర్ పాటూరి రామయ్య వ్రాశారు.శ్రీరాములయ్య సినిమాలో వాడిన "భూమికి పచ్చాని రంగేసినట్లు అమ్మలాలో.." పాట కారంచేడును ఉద్దేశించి రాసినదే. అదే సమయంలో పీపుల్స్‌వార్ నుంచి విభేదించి బయటకు వచ్చిన కె.జి.సత్యమూర్తి వంటి నాయకులతో కలిసి జిల్లాలో జరిగిన పలు ప్రజా, దళిత ఉద్యమాల్లో పనిచేశారు. టంగుటూరులో నవవధువు ఇందిర హత్యకు గురైన సమయంలో ఆయన రాసిన "కర్మభూమిలో పూసిన ఓ పువ్వా.. విరిసీ విరియని ఓ చిరునవ్వా.."పాట రాసి మహిళా ఉద్యమానికి వూపిరిలూదారు. దర్బన్‌లో జాతి వివక్షపై జరిగిన చారిత్రక అంతర్జాతీయ సదస్సులో కలేకూరి పాల్గొన్నారు. అప్పటి క్యూబా అధ్యక్షుడు ఫీడెల్ కాస్ట్రో సైతం తన ఉపన్యాసాన్ని ఆసక్తిగా విన్నారని కలేకూరి పలు సందర్భాల్లో చెప్పేవారు.యువక అనే కలం పేరుతో కలేకూరి ప్రసాద్ అన్న రాసిన కవితలు ఎంతోమందిని కదిలించాయి. మండుతున్న చుండూరు, దళిత కవిత్వం లాంటి కవితా సంకలనాల్లో ఆయన కవితలు చోటుచేసుకున్నాయి. ప్రసాద్ రాసిన పాటలను పలు చిత్రాలకు ఉపయోగించుకున్నారు. 'కర్మభూమిలో పూచిన ఓ పువ్వా'.. 'భూమికి పచ్చాని రంగేసినట్టూ', చిన్ని చిన్ని ఆశలే చిందులేయగా తదితర గీతాలు బహు ప్రాచుర్యం పొందాయి. ఉద్యమ అవసరాల కోసం పలు పత్రికలకు సంపాదకత్వం వహించారు. ఇంగ్లీష్ భాషపై మంచి పట్టున్న ఆయన విదేశీ సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించారు. స్వామి ధర్మతీర్థ రచించిన హిందూ సామ్రాజ్యవాద చరిత్ర పుస్తకాన్ని తెలుగులోకి తెచ్చారు. ఆ అనువాదం దాదాపు పది ముద్రణలు పొందింది. తెలుగులో రాచమల్లు రామచంద్రారెడ్డి తర్వాత ఆ స్థాయిలో అనువాదాలు చేసిన ఘనత కలేకూరికే దక్కుతుంది. కొంతకాలం సబ్ ఎడిటర్‌గానూ పనిచేశారు. చిలకలూరిపేట బస్సు ఘటనలో ఉరిశిక్ష పడిన చలపతి, విజయవర్ధనం కోసం జరిగిన ఉద్యమంలో ప్రముఖ విప్లవ దళిత కవి శివసాగర్‌తో కలిసి పాల్గొన్నారు.ధిక్కార పతాక కలేకూరి .నేను ఎప్పుడు పుట్టానో తెలియదు గానీ వేలఏళ్ళ క్రితం ఈ గడ్డ మీదనే చంపబడ్డాను తనెవరో, తన మూలాలేమిటో గుర్తించిన ఒక మూలవాసి చేసిన సాధికార ప్రకటన ఇది. పిడికెడు ఆత్మ గౌరవం కోసం, తనదైన జీవితం కోసం మరణం గొంతు మీద కాలేసి నిలదీసిన వైనమిది"కవిగా, కార్యకర్తగా నాయకుడిగా, గాయకుడిగా, విమర్శకుడిగా, అనువాదకుడిగా, పాత్రికేయుడుగా, మధుపాత్రికేయుడుగా, ప్రేమికుడిగా, సాయుధుడుగా, నిరాయుధుడుగా ఒక కొత్త రూపాన్ని ఆవిష్కరించుకుంటూ పోయిన బహురూపి. సిద్ధాంతపరంగా విప్లవవాదిగా మొదలై దళితవాదిగా కొనసాగాడు. మార్క్సిజాన్ని అంబేద్కరిజాన్ని రెండు కళ్ళు చేసుకుని దృష్టికోణాన్ని విస్తరించుకున్నాడు.ఎక్కడా కుదురుగా నిలవకపోవడం అతని ప్రత్యేకత.అతను స్వేచ్ఛావాది అరాచక వాది. ఒక మూసలో ఇమిడేరకం కాదు. బంధాలకు, అనుబంధాలకు, సంకెళ్ళకు, ప్రేమలకు, పెళ్ళిళ్లకు, స్నేహాలకు, దేహాలకు చిక్కినట్టే చిక్కి లిప్తపాటులో తప్పించుకుపోగల అపర పాపియాన్. ఆ మహాకవి మేధావి కలేకూరి ప్రసాద్ అన్నకు జోహార్లుబీ జై భీమ్ జై భీమ్ భూమి.

# కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**తుని-నవభూమి:** కాకినాడ జిల్లా తుని జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా.. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామానికి చెందిన గెద్దం రామరాజు, రాజమహేంద్రవరానికి చెందిన వెంకట సుబ్బారావు, కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం కొవ్వాడకు చెందిన గోనా శివశంకర్, పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన వారాడ సుధీర్, ఏలూరు జిల్లా పోలవరానికి చెందిన షేక్ హజరత్ అలీ రాజమహేంద్రవరంలోని అపోలో ఫార్మసీ ఉద్యోగులు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన కంపెనీ సమావేశానికి హాజరై రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. అర్ధరాత్రి దాటిన తర్వాత కాకినాడ జిల్లా తుని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామరాజు(38), సుధీర్(36), హజరత్ అలీ(35) అక్కడికక్కడే మృతి చెందగా వెంకట సుబ్బారావు, శివశంకర్ తీవ్రంగా గాయపడ్డారు. ఇనుప కడ్డీల లోడు లారీని నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేయడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని కారులో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని తుని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. మృతుల్లో షేక్ హజరత్ అలీకి ఇటీవలే వివాహమైనట్టు కుటుంబీకులు తెలిపారు.

**మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి**

ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం పట్ల మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి.. ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని స్పష్టంచేశారు.

